## మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలి.



**ఆంధ్ర ప్రగతి చాగలమర్రి, డిసెంబర్ 30:**మొక్కలను విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని వృక్ష యజ్ఞం సొసైటీ వ్యవస్థాపకురాలు లావణ్య పిలుపునిచ్చారు. చాగలమరి మండలం మద్దూరు గ్రామంలో వెలసిన శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ముక్కోటి ఏకాదశి సందర్భంగా భక్తులకు తులసి మొక్కలు పంపిణీ కార్యక్రమాన్ని ఆమె నిర్వహించారు. ఈ సందర్భంగా 200 మందికి పైగా భక్తులకు ఆమె ఉచితంగా తమ సంస్థ ద్వారా మొక్కలను పంపిణీ చేశారు. తమ సంస్థ ద్వారా విరివిగా మొక్కలు నాటడం, మొక్కల పంపిణీ కార్యక్రమాలను ఒక ఉద్యమంలా చేపట్టడం జరిగిందని తెలిపారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి పర్యావరణాన్ని రక్షించాలని సూచించారు. మొక్కలు నాటడం ద్వారా కాలుష్యాన్ని నివారించవచ్చునని తెలిపారు. పుట్టినరోజులు, ఫంక్షన్ల పేరిట ధనం వృధా చేయకుండా సమాజానికి ఉపయోగపడే మొక్కలు నాటి సంరక్షించడం ఎంతో మేలని తెలిపారు. పాఠశాల విద్యార్థిని డిలీనా పుట్టినరోజు సందర్భంగా ఈరోజు మొక్కలు నాటడం ఎంతో సంతోషంగా ఉందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వృక్షయజ్ఞం సభ్యులు లక్ష్మీ ప్రసన్న, జాహ్నవి, సుభాషిని తదితరులు పాల్గొన్నారు.

## నంద్యాల త్యాగరాజ స్వామి దేవస్థానంలో ఘనంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు..!

-ఆలయ చైర్మన్ ఊడుమాల్పూరం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:** నంద్యాల పట్టణంలోని త్యాగరాజ స్వామి దేవస్థానం నందు ఆలయ చైర్మన్ ఊడుమాల్పూరం మల్లుగాళ్ళ సుబ్బరాయుడు మరియు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా ముక్కోటి ఏకాదశి వేడుకలు నిర్వహించారు. వైకుంఠ ఏకాదశి పర్వదినాన్ని పురస్కరించుకుని ఇవాళ వేకువజాము నుండి ఆ దేవదేవుడు వెంకటేశ్వర స్వామిని వైకుంఠ ఏకాదశిని పురస్కరించుకొని ఉత్తర ద్వారం ద్వారా భక్తులు స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకములు, అర్చనలు, విశేష పూజలు నిర్వహించారు. అలాగే ఆలయంలో నిర్వహించిన వైకుంఠ ద్వార దర్శన కార్యక్రమంలో నాయి బ్రాహ్మణ బంధుమిత్రులు మరియు కాలనీ భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ పరిసరాలు భక్తిశ్రద్ధలతో, ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడాయి. పూజా కార్యక్రమంలో భాగంగా వెలిగించిన జ్యోతిలో స్వామివారి గోవింద నామాలతో విశేషంగా భక్తులకు దర్శనమిచ్చారు. ఈ అద్భుత ఘట్టాన్ని తిలకించిన భక్తులకు గొప్ప అనుభూతిని, సంతోషాన్ని, నమ్మకాన్ని కల్గించింది. ఈ కార్యక్రమంలో యం.సుబ్రహ్మణ్యం (ఏఈ) ఉద్యోగుల సంఘం అధ్యక్షుడు, యం.శీనయ్య ట్రెజరర్, రామ మద్దయ్య టీడీపీ విశ్వనగర్ 17వ వార్డు ఇన్చార్జి, నాగ పుల్లయ్య, రామ మద్దయ్య (ట్రెజరర్), బాంబే వెంకటేశ్వర్లు, శేఖర్, వెంకట్, భాస్కర్, చిందుకూరు శ్రీనివాసులు, తిరుపతయ్య, నాయీబ్రాహ్మణ బంధువులు, మిత్రులు, భక్తులు, తదితరులు అధిక సంఖ్యలో అత్యంత భక్తి శ్రద్దలతో పాల్గొనడం జరిగింది.

# వైభవంగా జరిగిన రావూస్ జూనియర్ కళాశాల

# 33 వ వార్షికోత్సవ వేడుకలు.

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న మంత్రి ఎన్ఎండి ఫరూక్.

### నంద్యాల జిల్లా టిడిపి ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు.








**ఆంధ్ర ప్రగతి నంద్యాల డిసెంబర్ 30:** నంద్యాల పట్టణ శివారులోని ఎల్.కె.ఆర్ ఫంక్షన్ హాల్ నందు రావూస్ కళాశాల చైర్మన్ ఎ.ఎమ్.వి. అప్పారావు, డైరెక్టర్ ఎ. మౌని చంద్ర ఆధ్వర్యంలో రావూస్ జూనియర్ కళాశాల 2025 విద్యా సంవత్సర 33 వ వార్షికోత్సవ వేడుకలు అత్యంత వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎన్ఎండి ఫరూక్, నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా మంత్రి ఎన్ఎండి ఫరూక్ మాట్లాడుతూ.. విద్యార్థి దశ నుండే క్రమశిక్షణ, సమయపాలన అలవరుచుకుంటే జీవితంలో అద్భుతాలు సాధించవచ్చు అన్నారు . మారుతున్న కాలానికి అనుగుణంగా సాంకేతిక నైపుణ్యాలను (టెక్నికల్ స్కిల్స్) పెంపొందించుకోవాలని, ప్రతి విద్యార్థి ఒక స్పష్టమైన లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని సూచించారు. 1992 నుండి నంద్యాల ప్రాంతంలో రావూస్ విద్యాసంస్థలు విద్యావ్యాప్తికి చేస్తున్న కృషిని అభినందించారు. వ్యవస్థాపక చైర్మన్ ఎ.ఎమ్.వి. అప్పారావు గారి నేతృత్వంలో వేలాది మంది విద్యార్థులు ఉన్నత స్థానాల్లో స్థిరపడటం సంతోషకరమన్నారు. విద్యారంగ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, విద్యార్థుల సంక్షేమం కోసం మరిన్ని పథకాలు అమలు చేస్తామని హామీ ఇచ్చారు.



నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ యువత సాంకేతికతను అందిపుచ్చుకుంటూనే ఉన్నత లక్ష్యాల వైపు పయనించాలని ఆకాంక్షించారు. అనంతరం వివిధ పోటీలలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు మరియు ఇంటర్మీడియట్ పబ్లిక్ ఎగ్జాంలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు ప్రధానం చేశారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ యుగంధర్ బాబు,నంద్యాల మున్సిపల్ కమిషనర్ శేషన్న, ఐఎంఏ మాజీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ జి. రవికృష్ణ, నంద్యాల మార్కెట్ యార్డ్ చైర్మన్ గుంటుపల్లి హరిబాబు, మిట్నాల రవి, సురేష్ రెడ్డి, ప్రిన్సిపల్ సుంకయ్య, లక్ష్మీకాంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.















